క్లుప్తంగా

డ్వాక్రా మహిళలకు శిక్షణ

బూర్జ: డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలని వెలుగు ఏపీడీ నారాయణరావు అన్నారు. మండల కేంద్రంలో గల వైఎస్సార్ ఇందిరా క్రాంతి పథకం సమావేశ మందిరంలో ఏపీఎం పి.బాబూరావు ఆధ్వర్యంలో బుధవారం రెండో రోజు డ్వాక్రా మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న స్త్రీనిధి, చేయూత, జగన్న తోడు వంటి పథకాలు ద్వారా చిన్నచిన్న వ్యాపారాలు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. వీఓఏలు, సంఘాల అధ్యక్షులు, కోశాధికారులు, సెక్రటరీలు, స్వయం సహాయక సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

ఏజీపీకి సత్కారం

నరసన్నపేట: స్థానిక కోర్టులో ఏజీపీగా నియమించబడిన గొండు సత్యనారాయణకు స్థానిక శిష్టకరణ సంఘం ప్రతినిధులు బుధవారం సత్కరించారు. శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ, సంఘం ప్రతినిధులు ఎస్.ప్రభాకరరావు, డీవీ రఘు, బీ.మోహనరావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం



బోరును ప్రారంభిస్తున్న సర్పంచ్ తిరుపతిరావు

సరుబుజ్జిలి: గ్రామంలో తాగునీటి సమస్యలేకుండా చూస్తామని డకరవలస సర్పంచ్ సురవరపు తిరుపతిరావు తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యను గుర్తించిన సర్పంచ్, బుధవారం కొత్తగా తాగునీటి బోరును ఏర్పాటు చేశారు. అలాగే సుభద్రాపురం గ్రామంలో పాడైన బోర్లను మరమ్మతులు చేయించారు.

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత



బీమా అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ కామేశ్వరరావు

ఆమదాలవలస: పట్టణ పరిధిలోని 4వ వార్డు గేదెలవానిపేటకు చెందిన తోటబుచ్చిబాబు మంగళవారం రాత్రి మృతిచెందారు. వైఎస్సార్ బీమా తక్షణసాయం రూ.10 వేలను మృతుని భార్య పద్మకు బుధవారం అంజేశారు. వార్డు మాజీ కౌన్సిలర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు సాధు కామేశ్వరరావు, వార్డు సంక్షేమ సహాయ కార్యదర్శి ఐ.కుమారస్వామి, ఆర్పీ ఎస్.లక్ష్మి ఉన్నారు.

క్రీడా కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సాధుబాబు

కొత్తూరు: మండలంలోని గూనభద్ర ఆర్‌ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న గదాబపేట, పాడలి, భీమవరం గ్రామాలకు చెందిన క్రీడాకారులకు క్రికెట్, వాలీబాల్ కిట్లును సర్పంచ్ పెదకోట సాధుబాబు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

190 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ పాపారావు

ఆమదాలవలస రూరల్: ఆర్థరైటిస్‌పై తగిన జాగ్రత్తలు పాటించాలని, లేకుంటే అనారోగ్య సమస్యలు వస్తావని నేచురల్ హెల్త్‌కేర్ సెంటర్ డాక్టర్ రెడ్డి పాపారావు అన్నారు. మండలంలో చిన్నజొన్నవలస గ్రామంలో గల అప్పలనరసమ్మ నేచురల్ హెల్త్‌కేర్ సెంటర్ వద్ద జెండూ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను బుధవారం నిర్వహించారు. 190 మందికి వైద్య నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడ, వెన్ను, మోకాళ్లనొప్పులు, అర్థరైటిస్ నొప్పితో బాధపడే రోగులకు ఎముక ఖనిజ సాంద్రత పరీక్ష నిర్వహించడం వల్ల అందులో ఉన్న లోపాలను గుర్తించవచ్చన్నారు. ఎముకల పటిష్టతను తెలుసుకునేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. జెండూ కంపెనీ ప్రతినిధి రామ్, సిబ్బంది పాల్గొన్నారు.



పాతపట్నం: సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు



సారవకోట:కిన్నెరవాడ ప్రాథమిక పాఠశాలలో భోగి మంట వెలిగిస్తున్న ఉపాధ్యాయులు



నరసన్నపేట: యారబాడులో హరిదాసుకు భత్యం వేస్తున్న మహిళలు



సారవకోట: బద్రి ప్రాథమిక పాఠశాలలో భోగి మంట చుట్టూ నిల్చున్న విద్యార్థులు

సందడిగా సంక్రాంతి సంబరాలు

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు
- పాఠశాలల్లో నెలకొన్న పండగ వాతావరణం

ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులు ధరించారు. వివిధ వేషధారణల్లో ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేశారు. విద్యార్థినులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. పలు గ్రామాల్లో హరిదాసులు సందడి చేశారు. – సాక్షి నెట్‌వర్క్



హిరమండలం: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రంగవల్లుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



బూర్జ: ఓవిపేట ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు, సిబ్బంది



పొందూరు: తాడివలస జిల్లా పరిషత్ పాఠశాలలో భోగి మంట వేసిన విద్యార్థులు



ఆమదాలవలస రూరల్: సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వెదుళ్లవలస విద్యార్థులు



పొందూరు: తానెం ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు



నరసన్నపేట: గీతాంజలి స్కూల్లో భోగి మంట వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

గడపగడపలో సంక్షేమ వెలుగులు



నరసన్నపేట: సంక్షేమ పథకాలు బుక్‌లెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: కొమనాపల్లిలో మహిళకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి

నరసన్నపేట: ఇచ్చిన మాట ప్రకారం గడపగడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని యారబాడు పంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. 210 ఇళ్లకు వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియతో కలిసి వెళ్లి ప్రభుత్వం గడిచిన మూడున్నరేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తమకు పింఛన్, ఇళ్లు మంజూరు చేయాలని మురకాడ లక్ష్మి, మురకాడ నరసమ్మ ఎమ్మెల్యేను కోరారు. వీటితోపాటు పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 98 శాతం అమలు చేయడంతోపాటు అదనంగా పలు పథకాలు అమలు చేస్తున్న సీఎం జగన్‌కు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఇలాంటి సీఎం పేద ప్రజలకు అవసరమన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టీడీపీ, జనసేన నాయకులు తట్టుకోలేక పోతున్నారన్నారు. యారబాడు సర్పంచ్ యాబాజీ రమేష్, ఎంపీటీసీ సురవరం పాపినాయుడుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, ఎంపీడీఓ మధుసూదనరావు, డిప్యూటీ తహసీల్దార్ హేమసుందర్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్ని ఆనందరావు, యారబాటి కన్నబాబు, కోరుకొండ శాంతారావు, మండల నాయకుడు సురంగి నర్సింగరావు తదితరులు పలువురు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి..

పాతపట్నం: ఈ మూడున్నరేళ్లలో ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చిన ప్రయోజనాన్ని ప్రజలకు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని ఆర్.ఎల్.పురం గ్రామ సచివాలయ పరిధిలోని సోద, కొమనాపల్లి కాలనీ గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులకు చేకూర్చిన ప్రయోజనాన్ని వివరిస్తూ సీఎం జగన్ రాసిన లేఖను అందజేశారు. కాలనీలు మంజూరు చేయాలని పలువురు మహిళలు ఎమ్మెల్యేను కోరారు.

రెండో విడతలో జగనన్న కాలనీలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీడీఓ పి.జయంత్ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కల్యాణ్, ఏపీఎం మనోరత్నం, ఈఓపీఆర్డీ ప్రసాద్ పండా, వైఎస్సార్‌సీపీ నాయకులు గేదెల సూర్యం, రెడ్డి అపర్ణ, నారాయణరావు, వై.సూర్యం, సంజీవరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

భూసర్వేతో సమస్యల పరిష్కారం



ఈ-పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్

ఆమదాలవలస రూరల్: సమగ్ర భూసర్వేతో పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలోని కట్యాచార్యులపేట గ్రామ సచివాలయంలో భూసర్వే పూర్తి చేసిన రైతులకు బుధవారం ఈ-పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పరిష్కారం కాని భూములకు ఈ రీసర్వే ద్వారా పరిష్కారం కలిగి రైతులకు శాశ్వత భూహక్కును కల్పిస్తునట్లు పేర్కొన్నారు. వందేళ్ల తరువాత చేపట్టిన ఈ సమగ్ర భూసర్వే ద్వారా భూవివాదాలకు ఎటువంటి అవకాశాలు ఉండవని స్పష్టం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ సర్వేను అమలు చేస్తున్నారని తెలిపారు. సర్పంచ్‌లు ఎన్ని రామచంద్రరావు, చిలకలపల్లి సురేష్, రీసర్వే డీటీ బాడాన శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చల్లవానిపేటలో గడపగడపకు మన ప్రభుత్వం

జలుమూరు: చల్లవానిపేటలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం 100వ రోజు గురువారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు పి.రాజప్పలనాయుడు బుధవారం తెలిపారు. కార్పొరేషన్ల చైర్మన్‌లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, డైరెక్టర్లు, వైఎస్సార్‌సీపీలోని అన్ని విభాగాల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న దృశ్యం

కొత్తూరు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని శ్రీవేంకటేశ్వర విద్యా సంస్థల డైరెక్టర్ జి.కృష్ణారావు అన్నారు. కొత్తూరులోని విద్యా సంస్థల ఆవరణలో కొత్తూరుకు చెందిన ఓం శాంతి ధ్యాన మందిరం వారు అందజేసిన మొక్కలను డిగ్రీ కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కరస్పాండెంట్ జి.సుధారాణి, ప్రిన్సిపాల్ బుధవారం మొక్కలు నాటారు. ఎస్‌ఎస్‌ఎస్ పీఓలు రవిచంద్ర, మహేష్, వలంటీర్లు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టుకు విశేష స్పందన



టాలెంట్ టెస్టు రాస్తున్న విద్యార్థులు

సారవకోట: మండలంలోని అలుదు రామాలయం ఆవరణలో విజయాంభికా యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన టాలెంట్ టెస్టులో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివేకానంద జయంతి పురస్కరించుకుని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు టాలెంట్ టెస్టు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు ఆ సంఘం అధ్యక్షుడు చల్లా ఆనందరావు తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్టులో పాతపట్నంకు చెందిన గుమ్మడి మహేశ్‌బాబు, పడాల ప్రనతి, మావూరి యోగి ప్రథమ, ద్వితీయ, తృతీయ, 9వ తరగతి విద్యార్థుల్లో మేషవరపు మధుశ్రీ, బి.జయవర్ధన్, ఎ.మోహిత్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిల్చారు. వ్యాసరచన పోటీల్లో జి.హైమావతి, జి.రాఘవేంద్ర, పి.శృతి, వక్తృత్వ పోటీల్లో బి.లోహిత్, జి.నీలిమ, ఎ.హేమశన్వి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు.

108 కలశాలతో ఊరేగింపు



కలశాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

పొందూరు: మండలంలోని మొదలవలస గ్రామంలో వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం 27వ పాశురం సందర్భంగా గ్రామంలోని మహిళలంతా 108 కలశాలతో ఊరేగింపుగా ఆయానికి చేరుకున్నారు. ఆండాల్, వేంకటేశ్వరస్వామి సన్నిధిలో కలశాలను సమర్పించారు. ఆలయ పూజారి బొడ్డేపల్లి రమణమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మాజీ ఎంపీపీ గోగుల చల్లం నాయుడు జ్ఞాపకార్థం వరుసగా రెండో ఏడాది నిర్వహిస్తున్న చల్లం నాయుడు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం కొత్తూరులో ప్రారంభించారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా యువత రాణించాలన్నారు. టోర్నమెంట్ నిర్వాహకుడు, ఏఎంసీ చైర్మన్ గోగుల వరప్రసాదరావురావు మాట్లాడుతూ టోర్నీలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాతో పాటు ఒడిశా రాష్ట్రానికి చెందిన 96 జట్లు తలపడనున్నట్లు చెప్పారు. మొదటి బహుమతి రూ.33 వేలు, రెండో బహుమతి రూ. 20వేలు, మూడో బహుమతి రూ. 15వేలు, జ్ఞాపికలు సంక్రాంతి రోజున అందజేస్తామన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ గోగుల మాధవి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ తోట నందకుమార్, ఎంపీటీసీ సభ్యుడు వనుము లక్ష్మీనారాయణ, పారాపురం సర్పంచ్ కుంచాల రత్నాలు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, హిరమండలం పీఏసీఎస్ చైర్మన్ ఏపీ సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు పడాల లక్ష్మణరావు, బూర్లె శ్రీనివాసరావు, గండివలస ఆనందరావు, పంకజ దాస్, పి.రామారావు నాయుడు, ధర్మారావు, నాగేంద్ర పాల్గొన్నారు.

జగనన్న తోడుతో చిరు వ్యాపారులకు లబ్ధి



లబ్ధిదారులకు నమూన చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: చిరు వ్యాపారులు వాళ్ల కష్టంపైనే ఆధారపడతారని, అందుకే వాళ్లకు అండగా ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక గ్రామ సచివాలయం-1 వద్ద నియోజకవర్గ స్థాయిలో జగనన్న తోడు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరు వ్యాపారుల జీవనోపాధికి అండగా జగనన్నతోడు పథకం నిలుస్తుందన్నారు. ఒక్కో వ్యాపారికి ఎలాంటి గ్యారెంటీ లేకుండానే రూ.10 వేల వరకు వడ్డీలేని రుణం అందిస్తున్నామన్నారు. 6వ విడతలో భాగంగా నియోజకవర్గం వ్యాప్తంగా 1,886 మందికి రూ.188.60 కోట్లు రుణాలు, వడ్డీ రియింబర్స్ 3,004 మందికి రూ.5.77 కోట్లు మంజూరయ్యాయన్నారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఈఓపీఆర్డీ ప్రసాద్ పండా, ఈఓ కూర్మారావు, ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు దొర పార్వతీశం, ప్రహల్లాదవుల్లాయ్, ఎనుగుతల సూర్యం, ప్రవీణ్, సవిరిగాన శ్రీను, జి.రాము, వెలుగు ఏపీఎంలు మనోరత్నం, రవిరాజ్, లలిత, శ్రీరామమూర్తి, వెలుగు సీసీ, సీఎఫ్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులతో గ్రామాల అభివృద్ధి

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: మౌలిక వసతులైన రోడ్లు, కాలువలు, తాగునీరు వంటివి ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కరవంజ పంచాయతీ పరిధి మట్టువానిపేటలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.5 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డును బుధవారం ప్రారంభించారు. సంక్షేమం, అభివృద్ధి తన రెండు కళ్లుగా భావించి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇతర రాష్ట్రాలకు ఆదర్శమన్నారు. ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ముసలినాయుడు, రాజప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.శ్యామలరావు, ధర్మాన జగన్, కరవంజ సర్పంచ్ జుత్తు నేతాజీ, పార్టీ నాయకులు తర్ర జీవరత్నం, దామ మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ, వాలీబాల్ పోటీలు ప్రారంభం



క్రీడలను ప్రారంభిస్తున్న ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి.సుందరరావు

ఆమదాలవలస: స్థానిక మున్సిపాలిటీ పరిధి రావికండిపేటలో జగనన్న సంక్రాంతి సంభరాల్లో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర వాలీబాల్, జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి.సుందరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం మంచితరుణమన్నారు. ఈ ఏర్పాట్లు చేసిన చింతాడ రవికుమార్‌ను అభినందించారు. కబడ్డీ పోటీల్లో 60 జట్లు, వాలీబాల్ పోటీల్లో 32 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు కబడ్డీ పోటీల్లో గొల్లపేటపై శివరాంపురం, నిమ్మతొర్లువాడపై చాపురం విజయం సాధించాయి. వాలీబాల్ పోటీల్లో బలగ, స్టేడియం జట్లు గెలుపొందాయి. రిఫరీలుగా ఎం.తిరుపతిరావు, ఆర్.లక్ష్మనాయుడు, ఎన్.రమేష్, ఎస్.నీలయ్య, పి.పావని, పి.తవిటమ్మ వ్యవహరించాన్నారు.